› 6


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




› 8


ఆదివారం SUNDAY 24.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12 +4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 289 ‖ వెల (Price) రూ.8.00 | చతుర్దశి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ఆదివారం, సూర్యోదయం: 6-17, సూర్యాస్తమయం: 6-28. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి ఉదయం 9-55 వరకు, తదుపరి పౌర్ణమి. నక్షత్రం: పూర్వఫల్గుణి ఉదయం 7-34 వరకు, తదుపరి ఉత్తరఫల్గుణి. వర్జ్యం: పగలు 3-41 నుంచి సాయంత్రం 5-30 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-55 నుంచి సాయంత్రం 6-26 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-49 నుంచి సాయంత్రం 5-38 వరకు. అమృతకాలం: రాత్రి 2-30 నుంచి తెల్లవారుజామున 4-18 వరకు. కాముని దహనం.

## మిడ్‌మానేరు దుస్థితి ఇది

• నిరుడు నిండు కుండ..



• నేడు ఇసుక పర్ర..



### మొన్న కళకళ .. నేడు వెలవెల

- 2019-2023 వరకు వాటర్‌హబ్
- కాళేశ్వరం జలాలతో నిండుగా ప్రాజెక్టు
- కాంగ్రెస్ పాలనలో పరిస్థితి రివర్స్ › 5

నీటి నిర్వహణ ఒక కళ.. పారకం తెలిసినవాడే రైతు.. ప్రవాహం తెలిసినవాడే పాలకుడు. నేటి కరువుకు నిన్నటి ప్రభుత్వమే కారణమంటూ తప్పించుకోజూస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు, అసలు వాస్తవాలను మసిబూసి మారేడుకాయ చేస్తున్నది. నాడు కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న ముందుజాగ్రత్తల వల్ల, కాళేశ్వరం నుంచి ముందే సమృద్ధిగా ఎత్తిపోయడం వల్ల నిరుడు మార్చిలో మిడ్‌మానేరు ఇలా నీళ్లతో కళకళలాడింది.. నిండుకుండలా తొణికిసలాడింది. విద్యుత్తు భారం కంటే రైతన్నల ప్రయోజనమే ముఖ్యమనుకున్న కేసీఆర్ పరిపాలన ఫలితమది. మరిప్పుడు? నిరుటికన్నా సాగు విస్తీర్ణం తగ్గింది. ఫలితంగా కరెంట్ వాడకం కూడా పడిపోయింది. అయినా ఎత్తిపోతలకు కరెంటు వాడకం వ్యర్థమనుకున్నారో లేక కాళేశ్వరాన్ని వాడితే కేసీఆర్ ప్రభుత్వానికి పేరు వస్తుందనుకున్నారో తెలియదు కానీ ప్రస్తుత ప్రభుత్వం సాగునీటి యాజమాన్య నిర్వహణను గాలికి వదిలేసింది.

**ఫలితంగా నేడు తెలంగాణ పంటపొలాలకు, ఉపరితల సాగరాలకు గుండెకాయలాంటి మిడ్‌మానేరు రిజర్వాయర్ ఇలా నీళ్లులేక ఇసుకపర్రై నిలిచింది.**

### హైదరాబాద్‌కు 'జల'దరింపు

- ప్రణాళిక లోపించడంతో పొంచివున్నముప్పు
- కృష్ణాబోర్డు కరుణిస్తేనే నగరానికి కృష్ణానీరు › 5
- కోటా పూర్తి'తో కేఆర్ఎంబీ నిర్ణయంపై ఉత్కంఠ
- కాళేశ్వర జలాలు లిప్టు చేయక ఎండిన ఎల్లంపల్లి



### ఒరిజినల్ కాంగ్రెసోళ్లకు అపాయింట్‌మెంటే ఇస్తలేడు

- వేరే పార్టీల నుంచి వచ్చిన వాళ్లకే పెద్దపీట
- రేవంత్ తీరుతో కార్యకర్తలు బాధపడుతున్నరు
- తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారు
- ఆయన చుట్టూ భజనపరులు వచ్చి చేరారు
- సీఎంలో మార్పు రావాలని మొక్కుకుంటున్నా
- కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ మండిపాటు

హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): 'ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ ఇస్తలేడు. అదే.. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారిని మాత్రం వెంటనే కలుస్తున్నడు. ఆయన తీరుతో కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నరు' అని కాంగ్రెస్ సీనియర్ నేత వీ హన్మంతరావు విమర్శించారు. అసలైన కాంగ్రెస్‌వాదులను పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తుందని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం అయ్యాక రేవంత్ ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. మొన్నటి › 2వ పేజీలో

# డమ్మీ కాంగ్రెస్!

## లోక్‌సభ సీట్లలో బలహీన అభ్యర్థులు

### స్థానికంగా పట్టులేనివారి ఎంపిక.. పారాచ్యూట్ నేతలకు టికెట్

### ఇది బీజేపీకి మేలు చేసేందుకేనా? మిత్రులను గెలిపించేందుకా?

### ఉపఎన్నికల తీరు పునరావృతం?.. రేవంత్‌పై పార్టీలో గుసగుస

### అన్ని చోట్లా పోటీలో డమ్మీ అభ్యర్థులే

### సీఎంపై మండిపడుతున్న ఆశావహులు!

హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బీజేపీ బలమే సీఎం రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీలో ఓ వర్గం జోరుగా ప్రచారం చేస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి బరిలో దిగే అభ్యర్థులు, వారిని ఎంపిక చేయటంలో రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరే అందుకు నిదర్శమని సూత్రీకరిస్తున్నది. కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచి బీజేపీకి బలాన్ని ఇవ్వటంలో భాగంగానే ఆయన వ్యవహరిస్తున్నారా? అన్న అనుమానాలు కలుగుతున్నాయని సదరు వర్గం నేతలు అంతర్గత చర్చల్లో గుండెలు బాదుకుంటున్నారని ప్రచారం సాగుతున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రయోజనం కలిగించేందుకు ఆ పార్టీతో చేసుకున్న లోపాయికారి ఒప్పందంలో భాగంగానే పోటీ ఇవ్వలేని అభ్యర్థులను రంగంలోకి దింపుతున్నట్టు ఆ వర్గం ఆరోపిస్తున్నది. ఈ అంశాన్ని పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. మరోవైపు, టికెట్ తమకే వస్తుందని ప్రచారం చేసుకొంటున్న అభ్యర్థుల స్థానాల్లో ఇతర పార్టీల నుంచి దిగుమతి అయిన నేతలను బరిలో దింపటం ఆశావహులకు మింగుడు పడటం లేదు. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్లు సైతం రేవంత్, ఆయన వర్గంపై విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీలో › 2వ పేజీలో

**చేవెళ్ల**
బీజేపీ: కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
కాంగ్రెస్: గడ్డం రంజిత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్**
బీజేపీ: పోతుగంటి భరత్ ప్రసాద్
కాంగ్రెస్: మల్లు రవి

**మల్కాజిగిరి**
బీజేపీ: ఈటల రాజేందర్
కాంగ్రెస్: సునీతా మహేందర్‌రెడ్డి

**సికింద్రాబాద్**
బీజేపీ: జీ కిషన్‌రెడ్డి
కాంగ్రెస్: దానం నాగేందర్







బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన పార్టీ భువనగిరి లోక్‌సభ అభ్యర్థి క్యామ మల్లేశ్. చిత్రంలో ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి; (పక్కన) బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్, నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

# సామాజిక సమతూకం

## బీఆర్‌ఎస్ లోక్‌సభ టికెట్లలో అన్ని వర్గాలకు సమప్రాధాన్యం

- 16 స్థానాలకు అభ్యర్థులు ఫైనల్
- మిగిలింది ఒక్క హైదరాబాద్ సీటే
- లష్కర్ నుంచి పద్మారావుగౌడ్, భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి
- మరో ముగ్గురిని ప్రకటించిన కేసీఆర్

హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్‌ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రకటించిన 16 స్థానాల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం › 2వ పేజీలో

**అభ్యర్థుల ఎంపిక ఇలా..**

| వర్గం | అభ్యర్థులు |
|---|---|
| బీసీలు | ఐదుగురు |
| రెడ్లు | నలుగురు |
| వెలమ | ఒకరు |
| కమ్మ | ఒకరు |
| ఎస్సీ,ఎస్టీలు | ఐదుగురు |






### బీజేపీతో టచ్‌లో డీకే శివకుమార్?

**40 మంది ఎమ్మెల్యేలతో రెడీగా ఉన్నారు: బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నం**

**ఒక్కో కాంగ్రెస్ ఎమ్మెల్యేకు 50 కోట్ల ఆఫర్ : సీఎం సిద్ధరామయ్య** › 6



### ఆరుగురు కాంగ్రెస్ రెబల్స్ బీజేపీలోకి

ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా

కమలం పార్టీలోకి 9 మంది మాజీలు

**హిమాచల్‌లో ముదిరిన సంక్షోభం** › 10




### తప్పుడు కేసుపై పోరాడుతా

- అభియోగాలన్నీ నిరాధారమే
- ఈసీ జోక్యం చేసుకోవాలి › 2
- కోర్టు వద్ద మీడియాతో కవిత
- మరో 3 రోజులు కస్టడీ పొడిగింపు
- 26న మళ్లీ కోర్టు ముందు హాజరు
- అదే రోజున బెయిల్‌పై విచారణ





SADULA SUDARSHAN, B.Com, LL.B., Advocate, Nirmal  Dated: 11-03-2024

LEGAL NOTICE

... That as on 03-03-2024 you have to pay a sum of Rs. 2, 32, 876.56 and interest there from.

Therefore you are hereby called upon to pay Rs. 2, 76, 876.56 (Rupees Two Lakhs- Thirty two- thousands -Eight hundred and seventy six fifty six paise only) and interest from 04-03-2024 within (15) days from the date of receipt of this notice failing which the Bank is constrained to initiate legal action for its recovery holding you responsible for all costs and consequences incidental thereto.

బ్యాంకుల్లో రుణాలున్న రైతులెవ్వరూ రూపాయి కట్టొద్దు. డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తాం. ఇప్పటివరకు లోన్ తీసుకోనోళ్లు పోయి తెచ్చుకోండి. తీసుకున్నోళ్లకు మా ప్రభుత్వం రుణమాఫీ చేశాక బ్యాంకోళ్లు మళ్లీ లోన్లు ఇస్తరు.

**- ఇవి ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు.**

# రైతన్నలకు లీగల్ నోటీసులు

- బ్యాంకుల తరపున పంపుతున్న లాయర్లు
- వందరోజులైనా అమలవని 2లక్షల రుణమాఫీ
- పంట రుణాలపై కాంగ్రెస్ సర్కారు మౌనం
- ఆగం చేయొద్దని వేడుకుంటున్న అన్నదాతలు

మంచిర్యాల, మార్చి 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): క్రాప్‌లోన్లు తీసుకున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నెత్తిన చేయి పెట్టింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒకటే మాట.. రుణమాఫీ ఇగ చేస్తం.. అగ చేస్తం..అంటూ రైతులను ఆగమాగం చేసింది. ముహూర్తం పెట్టినం.. మార్చి 15 నుంచి చేస్తం.. అని పూటకో మాట చెప్తూ కాలం వెళ్లదీసింది. వందరోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి.. వంద రోజులు దాటినా చడీచప్పుడు లేదు. తాజాగా › 5వ పేజీలో

### తాగునీటి కోసం ధర్నాచేసినందుకు మహిళలపై ఎన్నికల కోడ్ కేసులు › 5



నా కొడుకుల్లారా..

# ముడ్డిబొక్క పగలగొడ్తా!

### నక్రాల్ చేస్తున్నరా

- మంత్రి పొన్నం మరో వాయిస్ లీక్..
- సోషల్ మీడియాలో ఆడియో వైరల్
- సబ్‌స్టేషన్ గురించి మాట్లాడేందుకు ప్రయత్నించిన తిరుపతిపై మండిపాటు

కరీంనగర్, మార్చి 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'నా కొడకల్లారా.. నక్రాలు చేయకుర్రి.. ముడ్డి బొక్క పగలగొడుతా' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన మరో ఆడియో లీకైంది. ఈసారి సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి సంబంధించి అడిగిన తిరుపతిగౌడ్ అనే వ్యక్తిపై మంత్రి తీవ్ర › 3వ పేజీలో